# అంజూరపు చెట్టు

**లూకా 13:6-9** మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను. ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు దాని పండ్లు వెదక వచ్చినప్పుడు ఏమియు దొరకలేదు.
గనుక అతడు ఇదిగో మూడేండ్లనుండి నేను ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదక వచ్చుచున్నాను గాని యేమియు దొరకలేదు; దీనిని నరికి వేయుము, దీని వలన ఈ భూమియు ఏల వ్యర్థమైపోవలెనని ద్రాక్ష తోటమాలితో చెప్పెను.
అయితే వాడు అయ్యా, నేను దాని చుట్టు త్రవ్వి, యెరువు వేయుమట్టుకు ఈ సంవత్సరము కూడ ఉండనిమ్ము.
అది ఫలించిన సరి, లేనియెడల నరికించి వేయుమని అతనితో చెప్పెను.

**అంజూరపు చెట్టు**

1. నెమ్మదిగా ఎదుగుతుంది
2. ఏడాదికి ఒక పంట

యజమానుడు వచ్చినప్పుడు ఫలించాలి. ఇశ్రాయేలీయుల మధ్యలో ఒక నువ్వు మరి నువ్వు ఫలిస్తున్నావా?
బిడ్డ ఎదగాలి ... అదే మనం కోరుకుంటాము.

**ఆత్మ ఫలము**

**గలతీ 5:22** అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.

**అంజూరపు చెట్టు**

**1. కప్పుకొనుటకు: ఆది 3:7** అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి.
**ఆది 3:21** దేవుడైన యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడిగించెను.

**2. ప్రాణము తెప్పరిల్లజేస్తుంది: 1సమూ 30:11**పొలములో ఒక ఐగుప్తీయుడు కనబడెను. వారు దావీదు నొద్దకు వాని తోడుకొని వచ్చి, వాడు మూడు రాత్రింబగళ్లు అన్నపానము లేమియు పుచ్చుకొనలేదని తెలిసికొని, వానికి భోజనము పెట్టి దాహమిచ్చి అంజూరపు అడలోని ముక్కను రెండు ద్రాక్ష గెలలను వానికిచ్చిరి.

**3. నిర్భయము కలుగజేస్తుంది.**

**1రాజు 4:25** సొలొమోను దినములన్నిటను ఇశ్రాయేలు వారేమి యూదా వారేమి దాను మొదలుకొని బెయేర్షెబా వరకును తమ తమద్రాక్ష చెట్ల క్రిందను అంజూరపు చెట్ల క్రిందను నిర్భయముగా నివసించుచుండిరి.
**మీకా 4:4** ఎవరి భయము లేకుండ ప్రతి వాడును తన ద్రాక్ష చెట్టు క్రిందను తన అంజూరపు చెట్టు క్రిందను కూర్చుండును; సైన్యములకధిపతియగు యెహోవా మాట యిచ్చియున్నాడు.
**యిర్మీ 4:4** అవిధేయులై యుండుట మానుకొని మీ దుష్టక్రియలను బట్టి యెవడును ఆర్పివేయలేనంతగా నా ఉగ్రత అగ్ని వలె కాల్చకుండునట్లు యూదావారలారా, యెరూషలేము నివాసులారా, యెహోవాకు లోబడియుండుడి.
**కీర్త 3:5,6** యెహోవా నాకు ఆధారము, కావున నేను పండుకొని నిద్రపోయి మేలుకొందును.
పది వేలమంది దండెత్తి నామీదికి వచ్చి మోహరించినను నేను **భయపడను.**

**4. మాధుర్యమునిస్తుంది మరియు మంచి ఫలములనిస్తుంది:**

**న్యాయా 9:10,11** అప్పుడు చెట్లు నీవు వచ్చి మమ్మును ఏలుమని అంజూరపు చెట్టు నడుగగా

అంజూరపు చెట్టు చెట్ల మీద  రాజునైయుండి యిటు అటు ఊగుటకు **నా మాధుర్యమును నా మంచి ఫలములను** నేనియ్యక మానుదునా? అని వాటితో అనెను.

**5. మాదిరి చూపిస్తుంది:**

**మార్కు 13:28** అంజూరపు చెట్టును చూచి యొక ఉపమానము నేర్చుకొనుడి. దాని కొమ్మ యింక లేతదై చిగిరించు నప్పుడు వసంతకాలము సమీపముగా ఉన్నదని మీకు తెలియును.

**హోషే 9:10** అరణ్యములో ద్రాక్షపండ్లు దొరికినట్లు ఇశ్రాయేలు వారు నాకు దొరికిరి; చిగురుపెట్టు కాలమందు అంజూరపు చెట్టు మీద తొలి ఫలము దొరికినట్లు మీ పితరులు నాకు దొరికిరి. అయితే వారు బయల్పెయోరు నొద్దకు వచ్చి ఆ లజ్జాకరమైన దేవతకు తమ్మును తాము అప్పగించుకొనిరి; తాము మోహించిన దాని వలెనే వారు హేయులైరి.

**మత్త 24:32,33** అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపు కొమ్మ లేతదై చిగిరించు నప్పుడు వసంతకాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును.
ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి.

**లూకా 21:29** మరియు ఆయన వారితో ఈ ఉపసమానము చెప్పెను అంజూరపు వృక్షమును సమస్త వృక్షములను చూడుడి.

**6. గాయములను కడుతుంది:**

**2 రాజులు 20:7** పిమ్మట యెషయా – అంజూరపు పండ్ల ముద్ద తెప్పించుడని చెప్పగా వారు దాని తెచ్చి కురుపు మీద వేసిన తరువాత అతడు బాగుపడెను.

**7. రాకడను గుర్తు చేస్తుంది:**

**మత్తయి 21:18-21**
ఉదయమందు పట్టణమునకు మరల వెళ్లుచుండగా ఆయన ఆకలి గొనెను.
అప్పుడు త్రోవ ప్రక్కను ఉన్న యొక అంజూరపు చెట్టును చూచి, దానియొద్దకు రాగా, దానియందు ఆకులు తప్ప మరేమియు కనబడలేదు. గనుక దానిని చూచి ఇక మీదట ఎన్నటికిని నీవు కాపు కాయకుందువు గాక అని చెప్పెను.
తక్షణమే ఆ అంజూరపు చెట్టు ఎండిపోయెను.
శిష్యులది చూచి ఆశ్చర్యపడి  అంజూరపు చెట్టు ఎంత త్వరగా ఎండిపోయెనని చెప్పుకొనిరి.

**దేవుడు వచ్చే సరికి నువ్వు ఆత్మలో ఫలించాలి. లేని యెడల ఎండిపోతాము.**

**దేవుని ఆకలి తీర్చాలి.**

**ఆత్మల ఆకలి.**

**లూకా 13:6-9** మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను. ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు దాని పండ్లు వెదక వచ్చినప్పుడు ఏమియు దొరకలేదు.
గనుక అతడు ఇదిగో మూడేండ్లనుండి నేను ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదక వచ్చుచున్నాను గాని యేమియు దొరకలేదు; దీనిని నరికి వేయుము, దీని వలన ఈ భూమియు ఏల వ్యర్థమైపోవలెనని ద్రాక్ష తోటమాలితో చెప్పెను.
అయితే వాడు అయ్యా, నేను  దాని చుట్టు త్రవ్వి, యెరువు వేయుమట్టుకు ఈ సంవత్సరము కూడ ఉండనిమ్ము.
అది ఫలించిన సరి, లేనియెడల నరికించి వేయుమని అతనితో చెప్పెను.

**యోహాను 1: 50** అందుకు యేసు ఆ అంజూరపు చెట్టు క్రింద నిన్ను చూచితినని నేను చెప్పినందునవలన నీవు నమ్ముచున్నావా? వీటి కంటే గొప్పకార్యములు చూతువని అతనిలో చెప్పెను.